క్లుప్తంగా

'హలాల్ నిషేధం'



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని గ్రామదేవతల ఆలయాల వద్ద హలాల్ నిషేధించినట్లు సర్వ సమాజ్ ప్రజాఐక్య సమితి నాయకులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయా ఆలయాల వద్ద హలాల్ నిషేధించినట్లు సంబంధిత బోర్డును సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామదేవతలైన నల్లపోచమ్మ, మహాలక్ష్మీ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాల వద్ద హలాల్ హిందువులకు నిషేదమని తెలిపారు. ఇందుకు భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



మాక్లూర్: పెద్దపల్లి రైల్వే లైన్ నిర్మాణంతో మండలంలోని ఒడ్డెట్‌పల్లిలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ఒడ్డెట్‌పల్లిలో ఆదివారం ఆయన బాధితులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల క్రితం నిజామాబాద్ నుంచి పెద్దపల్లికి వేసిన రైల్వేలైన్ కారణంగా ఒడ్డెట్‌పల్లిలో దళితులకు చెందిన 28 ఇళ్లు కూలిపోయబడ్డాయన్నారు. ఇప్పటికీ వారిని ఆదుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వమైన బాధితులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభాకర్, ఒడ్డెన్న, గంగారాం, బాలయ్యలు పాల్గొన్నారు.

లెదర్ పార్కులపై చిన్నచూపు



ఆర్మూర్‌టౌన్: తెలంగాణలోని లెదర్‌పార్కులపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూసిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు సునీల్ మాదిగ, రామకృష్ణ అన్నారు. పట్టణంలోని యానంగుట్ట వద్ద గల లెదర్‌పార్కును మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్‌చైర్మన్ కొక్కెర భూమన్నతో కలిసి వారు ఆదివారం సందర్శించారు. మాదిగలను అభివృద్ధి చేసే ఉద్దేశంతో ప్రభుత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా 12 లెదర్ పార్కులు ప్రారంభించాయన్నారు. కానీ ఆ తరువాత నిధులు కేటాయించని కారణంగా మూతపడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి లెదర్‌పార్కులను ప్రారంభించాలని కోరారు. నాయకులు ప్రవీణ్, భవానిరెడ్డి, దుర్గారాజ్, గోపి, గంగాధర్, శివ పాల్గొన్నారు.

ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఆర్టీసీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం శంకర్, డిప్యూటీ ఆర్ఎంవో సరస్వతి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆదివారం వనభోజన మహోత్సవంని ర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైవర్లు ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు వనభోజనాలు చేసి, క్రీడలు ఆడారు. డీపో మేనేజర్ రవికుమార్, ఎస్‌టీఐ పారు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన కానిస్టేబుళ్ల చేరిక



రుద్రూర్/ఎడపల్లి: కోటగిరి, రుద్రూర్ పోలీస్ స్టేషన్‌లకు ఆదివారం కొత్త కానిస్టేబుళ్లు వచ్చారు. కోటగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏడుగురు, రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో ముగ్గురు బాధ్యతలు స్వీకరించినట్లు ఎస్సైలు సందీప్, సాయన్న తెలిపారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు ఏడుగురు కొత్త కానిస్టేబుళ్లు వచ్చినట్లు ఎస్సై వంశీచందర్ రెడ్డి తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. అధ్యక్షుడిగా గుర్రం సంతోష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ మహేష్, కోశాధికారిగా బిల్లా శంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, రమేష్, నవీన్, మోత్కూరు స్వరూప, కార్యదర్శులుగా గంగారాం, శ్యామ్, విజయ్, రమాదేవి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కమిటీతో అతిథులు ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్య, దామోదర్‌రెడ్డి, యాదగిరి, హన్మండ్లు, భూమేశ్వర్, శ్రీనివాస్, గంగాధర్ తదితరులున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఆర్మూర్‌లో రోడ్లను శుభ్రపరుస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు..



బోధన్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్/బోధన్‌టౌన్: రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్మూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, పార్టీ నాయకులు చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. అలాగే బోధన్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి, బల్దియా అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు రోడ్లను శుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 9వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



డొంకేశ్వర్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో రామకృష్ణ



ఆలూర్‌లో..



నందిపేట్‌లో..



బోధన్ పట్టణంలో..



సాలూరలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో విద్యార్థులకు ఆదివారం మండలస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రాల్లోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులు 'తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన'పై వ్యాసాలు రాశారు. ఆయా మండలాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేశారు. ప్రతి మండలం నుంచి మొదటి ముగ్గురిని ఎంపిక చేసి జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గంగా శంకర్ తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విద్యార్థినులకు, తల్లిదండ్రులకు వివరించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందించారు.



కమ్మర్‌పల్లిలో..



బాల్కొండలో..



వేల్పూర్‌లో..



మాణిక్‌బండార్ ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



వర్నిలో..

సంక్షిప్తం

జవాన్‌కు సన్మానం




నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన చిరంజీవి ఇటీవల ఆర్మీలో పదవీ విరమణ పొందారు. ఈమేరకు ఆదివారం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే


మాక్లూర్: మండలంలోని విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఎంబీఏ విద్యార్థులు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. కొత్తగా చేరే విద్యార్థులకు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ, సీనియర్ విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, సీఈవో అమృతలత, ప్రిన్సిపాల్ గణేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తైక్వాండో బెల్ట్ టెస్ట్




ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రజ్ఞ ఐఐటి స్కూల్ ఆవరణలో ఆదివారం తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ పోటీలను గ్రాండ్‌మాస్టర్ కరాటే భోజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ చంద్ర టెక్నో స్కూల్ 20 మంది విద్యార్థులకు ఎల్లో బెల్ట్, 17 మంది ఎల్లో, ఆరుగురు గ్రీన్ బెల్ట్‌లు పొందారు. తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు, ఈరవత్రి రాజశేఖర్ విజేతలకు సర్టిఫికెట్స్‌అందజేశారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విశ్వప్రసాద్‌కు సన్మానం



రుద్రూర్: రుద్రూర్ గ్రామానికి చెందిన విశ్వప్రసాద్ ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో ప్రతిభ చాటి మూడు ఉద్యోగాలకు అర్హత సాధించాడు. ఈసందర్భంగా ఆయనను ఆదివారం గ్రామంలో భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ మండల అధ్యక్షుడు కేవీ మోహన్, పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో శ్రీ సుధా సాహితి కళా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. రచయితలు, కవులు ఉల్లెంగల గంగాధర్, వేములవాడ జనార్ధన చారీ, బుచ్చయ్య, మధుసూధన్ తదితరులు పాల్గొని గేయాలు, కవితలు, పద్యాలు వినిపించారు. సాహిత్య అభిమానులు రెబ్బ శంకర్, గట్ల జలంధర్, మారుపాక నర్సయ్య, రవి, గంగాధర్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమురం భీమ్ సంగ్రహాలయం సందర్శన



డొంకేశ్వర్(ఆర్మూర్): ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో గల కుమురం భీమ్ గిరిజన సంగ్రహాలయాన్ని ఆదివారం మండలంలోని నడ్కుడ, గాదేపల్లి నాయక్‌పోడ్ సంఘ సభ్యులు సందర్శించారు. సంఘ సభ్యులు బండారి హన్మండ్లు, మెట్టు శ్రీనివాస్, భోజందర్‌లు కోరారు.

రోడ్డు పనులపై స్టే ఆర్డర్

ఎడపల్లి (బోధన్): మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన పిట్ల గంగాధర్ తన వ్యవసాయ భూమిలో నుంచి తనకు తెలియకుండానే రోడ్డు వేసినట్లు ఆదివారం తెలిపారు. దీనిపై బోధన్ కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తీసుకువచ్చినట్లు చెప్పారు. స్టే ఆర్డర్‌తో తహసీల్దారు, ఎస్సైలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవసాయ భూమిపై కుటుంబం బతుకుతుందని, దీనిని ఆక్రమించి తెలియకుండానే రోడ్డు వేసినట్లు తెలిపారు. రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, జక్క రాజేశ్వర్, చిన్నగంగారాం, మల్లయ్య, రాజుకుమార్, మహేశ్ యాదవ్, ధనుష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండలంలో..



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. జైడీ శ్రీనివాస్, భూమారెడ్డి, హన్మాన్, సతీష్, సుధాకర్, సోమేష్ పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలో..

వేల్పూర్: వేల్పూర్, జాన్కంపేట్ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తాం



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో రెంజర్ల , వన్నెల్(బి) గ్రామాల లింకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సంబంధిత రోడ్డును పరిశీలించారు. నిధుల కొరత వలన పనులు కొంత ఆలస్యమవుతున్నాయన్నారు. త్వరలోనే ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామన్నారు. నాయకులు చిన్నారెడ్డి, రమేశ్, హేమంత్, నవీన్, ప్రశాంత్, రాజన్న, షరీఫ్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సన్నరకం వడ్లకు బోనస్ చెల్లించడంతో వారు హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ విట్టం జీవన్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సట్లపల్లి సంతోష్, సట్లపల్లి ముత్తెన్న, కే ప్రశాంత్, గడి సురేష్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కోటగిరి (రుద్రూర్): కోటగిరి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ రాజు, ఉపాధ్యక్షుడిగా యోగేష్, కార్యదర్శి గా సాయి కుమార్, కోశాధికారిగా లక్ష్మీరాజు, సలహాదారులుగా రమేష్, విజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీకాంత్, రాఘవేంద్ర, వెంకటేశం, శేఖర్, గణేష్ ఎన్నికయ్యారు. సంఘ పెద్దలు పోల విఠల్‌రావ్, మాశెట్టి నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోగల మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రిక ఒక ప్రకటనలో తెలిపారు. చరిత్ర, స్టాటిస్టిక్స్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల కోసం అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టు పీజీలో 55% ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. ఆసక్తిగలవారు తమ సర్టిఫికెట్లను తీసుకొని ఈనెల 3న కళాశాలకు రావాలన్నారు. ఇంటర్వ్యూ, డెమోల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు.

కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళి



కోటగిరిలో కిష్టయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



పోతంగల్ మండల కేంద్రంలో..

రుద్రూర్/కోటగిరి/బోధన్/వర్ని: బోధన్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రుద్రూర్, కోటగిరి, బోధన్, వర్ని మండలాల్లో కిష్టయ్య చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు, ముదిరాజ్ నాయకులు, యువకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న కిష్టయ్య త్యాగం మరవలేనిదని పలువురు వక్తలు అన్నారు. కిష్టయ్య జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా జరపాలని, ప్రతి మండల కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.



వర్నిలో ..



సాలూర మండల కేంద్రంలో..

సింహ గర్జనకు తరలిన మాలలు

సాక్షి నెట్‌వర్క్: హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన మాలల సింహ గర్జన సభకు మాలలు భారీగా తరలివెళ్లారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల నుంచి ప్రత్యేక వాహనాల్లో మాల సంఘాల నాయకులు, కులస్తులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అంతకుముందు ఆయా మండలాలు, గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.



డొంకేశ్వర్ నుంచి హైదరాబాద్ తరలుతున్న మాల సంఘ నాయకులు

అధికారులు ప్రొటోకాల్ పాటించాలి

ఆర్మూర్: ఆర్మూర్ డిగ్రీకళాశాల స్థలాన్ని ఇటీవల కాంగ్రెస్ నాయకుడు వినయ్‌రెడ్డితోపాటు అధికారులు పరిశీలించడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఏ ప్రొటోకాల్ ప్రకారం వినయ్‌రెడ్డితో కలిసి వెళ్లారని ప్రశ్నించారు. అధికారులందరూ తప్పనిసరిగా ప్రొటోకాల్ పాటించాలన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి సమీకృత పాఠశాల ఏర్పాటు కోసం అంకాపూర్ గ్రామంలో స్థలాన్ని పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందించారన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యేకు ఎక్కడ పేరువస్తుందోనని వినయ్‌రెడ్డి అధికారులతో కలిసి ఆర్మూర్ డిగ్రీకళాశాల వద్ద స్థలాన్ని పరిశీలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు, బ్రిడ్జి అభివృద్ధి పనుల మంజూరుకు పెట్టిన వాటిని కాంగ్రెస్ నాయకుడు వినయ్‌రెడ్డి మంజూరు చేయించినట్లు చెప్పుకోడం సిగ్గుచేటన్నారు.నాయకులు కంచెట్టి గంగాధర్, జెస్సు అనిల్, కలిగోట గంగాధర్, దొండి ప్రకాష్, పోల్కం వేణు, ప్రశాంత్, కిరణ్, ఉదయ్‌గౌడ్, దక్షిణ మూర్తి ఉన్నారు.



ఆధ్యాత్మికం..

■ **కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర**



రుద్రూర్: మండల కేంద్రం నుంచి శబరిమల పుణ్య క్షేత్రానికి కాలినడకన బయలుదేరిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర కొనసాగుతోంది. ఆదివారం నాటికి 1200 కిలోమీటర్లు పూర్తి చేశారు. ప్రస్తుతం వారు తమిళనాడులోని కరూర్ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్నారు. మరో 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న శబరిమల పుణ్యక్షేత్రానికి ఈ నెల 9న చేరుకుంటామని స్వాములు వెల్లడించారు.

■ **నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-10.30 ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-1.30 మోనా-2 (ఇంగ్లీష్)-4.50 7.15 9.40
- స్క్రీన్-2 – రోటీ కపడా రొమాన్స్ (తెలుగు) - 12.05 6.15 భైరతి రణగల్ (తెలుగు) - 3.20 9.30
- స్క్రీన్-3 – కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్) -తెలుగు- 12.50 లక్కీభాస్కర్ (తెలుగు) - 3.45 7.00 జీబ్రా (తెలుగు) - 10.15
- స్క్రీన్-4 – అమరన్(తెలుగు)-11.20 2.50 6.20 9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటి కపడా రొమాన్స్ - 4.30 10.30
- స్క్రీన్-3 మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30 ఇష్క్(తెలుగు)-1.30 రోటి కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 అమరన్ - 12.00 . 7.00, 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05
- స్క్రీన్-2 మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్) 3.50
- స్క్రీన్-3 ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
- స్క్రీన్ -4 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-10.05 రోటి కపడా రొమాన్స్(తెలుగు) -1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30

- లలితామహల్ భైరతి రణగల్(తెలుగు)
- దేవి జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
- నటరాజ్ అమరన్ (తెలుగు)
- విజయ్ ఇష్క్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800